విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
హైదరాబాద్
22-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 253
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## చంద్రబాబు సిఎంగా ఉండడం
# ఎపి దురదృష్టం

- మావిగన్ పేరు చెబితే మూకుమ్మడి దాడులా
- ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు
- స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్న బాబు
- పెట్రో, డీజిల్ కొరతతోనూ ప్రజలకు చంద్రబాబు మోసం
- మీడియా సమావేశంలో మండిపడ్డ వైఎస్ జగన్



అమరావతి, :చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ చేసుకున్న దురదృష్టమని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. మావిగన్ అంటే బాబుకు గుండె ఆగిపోయేలా ఉంది. చంద్రబాబు నిర్ణయాలతో భవిష్యత్‌లో కూడా రాజధాని లేకుండా చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు.

2లో



### విజయ్ కేబినెట్‌లో కొత్తగా 23మందికి చోటు

ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం

2లో



### తిరుమలలో పెరిగిన రద్దీ

- వేసవి సెలవులతో భక్తుల రాక
- దర్శనానికి 24గంటలకు పైగా సమయం

## రేవంత్‌కు కేటీఆర్
# బహిరంగ లేఖ..

- ఎన్నాళ్లీ మొద్దు నిద్ర అని ప్రశ్న!
- పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ రేవంత్ కు కేటీఆర్ లేఖ
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారన్న కేటీఆర్
- 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన
- గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచి డిపాజిట్ వసూలు చేస్తున్నారని మండిపాటు
- రైతు ద్రోహిగా రేవంత్ మిగిలిపోతారని వ్యాఖ్య

తెలంగాణలో ప్రస్తుతం పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎంతకాలం మొద్దునిద్ర పోతారని ప్రశ్నిస్తూ ఆయనకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ నెల 23న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలోనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, అన్నదాతల సమస్యలపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కేటీఆర్



# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

## కనీస వేతనాలు అమలుకు నిర్ణయం

- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను



2లో



## 'స్త్రీ శక్తి' థీమ్‌తో 2026
# మహానాడు నిర్వహణ

- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చర్చ
- పెట్టుబడులు, యువతకు అవకాశాలపైనా ప్రస్తావన
- టిడిపి పోలిట్ బ్యూరోలో పలు అంశాలపై చర్చ

అమరావతి,మే21(ఆర్ఎన్ఎ): 2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని పొలిట్‌బ్యూరో టిడిపి నిర్ణయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు మహిళా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, మహిళల భాగస్వామ్యంతో అమలు చేసిన కార్యక్రమాలను మహానాడు వేదికగా

2లో

## బక్రీద్ సెలవు 27న కాదు...
# 28కి మార్పు

అమరావతి: ముస్లిం లు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండగ సెలవు దినాన్ని మారుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన మే 27న కాకుండా మే 28వ తేదీన ఈ బక్రీద్ సెలవు దినంగా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ

## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

### ముందు జాగ్రత్తలు ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ, ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో

# ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

- భారీగా పెరిగిన సైనిక వ్యయం
- సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా



వాషింగ్టన్: ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది. ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ. 2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా


2లో



## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

- కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక
- పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు

# విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ



### విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత

న్యూఢిల్లీ,మే: ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది.

# చంద్రబాబు సిఎంగా ఉండడం ఎపి దురదృష్టం

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు కారణంగా ఏపీ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇచ్చిన హామీలకు వెన్నుపోటు పొడిచారు. అమరావతిలో రోడ్లు, నీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకే రూ.2లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. ఆచరణ సాధ్యం కాదని తెలిసినా అమరావతిపై ముందుకు వెళ్తున్నారు. స్కామ్‌ల కోసమే చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు చేశారు. ఖజానా నుంచి రూ.9200 కోట్లు ఖర్చు చేయబోతున్నారు. స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారు. ప్రశ్నిస్తే చంద్రబాబుకు బీపీ పెరుగుతోంది. రాష్ట్రానికి రాజధాని ఉండాలనే మావిగన్‌ను ప్రతిపాదించాం. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా మావిగన్‌ను ప్రత్యామ్నాయంగా చూపించాం అన్నారు. అమరావతి అయితే జీరో నుంచి మొదలుపెట్టాలి. చంద్రబాబు స్కామ్‌ల కోసం ఏపీని ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు కూడా మావిగన్‌కు మద్దతు పలికారు. అది తట్టుకోలేక చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మంత్రులతో కూడా బూతులు మాట్లాడిస్తున్నారు. రూ.1200 కోట్లతో అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ ఉన్నా మళ్లీ అన్నీ కొత్తగా కడతానంటున్నారు. కొత్తగా నిర్మిస్తున్న 5 బిల్డింగ్‌ల నిర్మాణం పేరుతో చంద్రబాబు దోపిడీ చూస్తే ప్రజలు నివ్వెరపోతున్నారు. భవన డిజైన్లకే రూ.401 కోట్లు. ఈ ఐదు బిల్డింగులకు అయ్యే మొత్తం ఖర్చు రూ.10,665 కోట్లు.. అంటే ప్రస్తుతం చదరపు అడుగుకు రూ.20,427?. వాటి ఫర్నీచర్, ఇంటీరియర్ ఇంకా అదనపు ఖర్చులన్నమాట.. అంటే చదరపు అడుగుకు రూ.30 వేలు దాటుతుందన్న మాట. మళ్లీ ఇవే నిర్మాణాలకు కొత్త టెండర్లు పిలిచారు.. కానీ, పాత వాళ్లకే ఇచ్చారు. ÷వ్‌స్టార్ హోటల్స్‌కు కూడా చదరపు అడుగు రూ.4,500 లోపే!. తెలంగాణలో రూ.615 కోట్లతో కేసీఆర్ సచివాలయం కట్టారు. మన సెక్రటేరియట్‌కు మాత్రం ఇంత ఖర్చా? ఎందుకు?. కొత్త అసెంబ్లీ, కొత్త హైకోర్టు అంటూ మళ్లీ భారీగా ఖర్చు చేయబోతున్నారు. ఇదంతా విచ్చలవిడిగా చేస్తున్న దోపిడీనే' అని తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా గత రెండేళు ్లగా తాము ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నిస్తున్నామని జగన్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌తో పాటు మొత్తం 143 హామీల అమలు గురించి ప్రజలు కూడా సమాధానం కోరుతున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకోలేదని జగన్ విమర్శించారు. 2014-19 మధ్య కాలంలో కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితులు లేకపోయినా, 2015 ఫిబ్రవరిలో లీటర్‌కు రూ.4 చొప్పున పెట్రోలు, డీజిల్‌పై అదనపు భారం మోపారని గుర్తు చేశారు. అయితే తమ ప్రభుత్వ హయాంలో కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు ఉన్నప్పటికీ, చంద్రబాబు పెంచిన దానికంటే కేవలం ఒక్క రూపాయి మాత్రమే అదనంగా పెంచామని జగన్ పేర్కొన్నారు. ఆ సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ తీవ్ర విమర్శలు చేశారని అన్నారు.

## బక్రీద్ సెలవు 27న కాదు...28కి మార్పు

ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈ మార్పు వర్తిస్తుందని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. గతంలో ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన వార్షిక క్యాలెండర్ ప్రకారం.. మే 27వ తేదీ బక్రీద్ సెలవుగా ప్రకటించారు. అయితే చంద్రదర్శనం ఆధారంగా పండుగ తేదీ మారింది. దాంతో సెలవు రోజును కూడా మార్చాలని ఏప రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్య నిర్వాహణాధికారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు సీఈవో చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలించింది. అనంతరం సెలవును మే 28కి మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవో జారీ చేశారు.

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷టటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపూర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి.

## తిరుమలలో పెరిగిన రద్దీ

తిరుమల,మే21:వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో రద్దీ పెరుగుతోంది. శ్రీవారి దర్శనానికి కనీసం 24 గంటలపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనానికి గురువారం కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. దీంతో భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్2, నారాయణగిరి షెడ్స్ నిండిపోయి రింగ్ రోడ్డులోని పాచికాల్వ గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లో సుమారు నాలుగు కిలోమీటర్లు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 24 గంటలపైగా సమయం పడుతోందని తితిదే ప్రకటించింది. రద్దీ నేపథ్యంలో సంయమనంతో శ్రీవారిని దర్శించుకోవాలని తితిదే భక్తులకు సూచిస్తోంది. మరోవైపు తితిదే ఆధ్వర్యంలో ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, అన్నప్రసాద కేంద్రాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, ఆలయ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేసి, అధికారులు అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్యూలైన్‌లో భక్తులకు తాగునీరు, పాలు, అన్న ప్రసాదాలు శ్రీవారి సేవకుల ద్వారా అందిస్తున్నారు.

## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

చెన్నై,: తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది.జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్ తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇక తమిళనాడు కేబినెట్‌లో గరిష్ఠంగా 35 మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా 23 ఎమ్మెల్యేలు మంత్రులుగా చేరడంతో మంత్రి వర్గం సంఖ్య 32కు చేరింది. దీంతో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కే ఛాన్స్ ఉంది.

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

కాళేశ్వరం, : సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది.

## ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్ తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ ÷టైర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ ÷టైర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

## రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ..

డిమాండ్ చేశారు. తొమ్మిదిన్నరేళ్ల పాటు బీఆర్ఎస్ హయాంలో కొండంత ధైర్యంతో బతికిన సాగు రంగాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం కొద్ది నెలల్లోనే కన్నీటి సేద్యంగా మార్చేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే వారాల తరబడి పడిగాపులు కాస్తూ, గుండెపగిలి కుప్పకూలుతున్నా ప్రభుత్వానికి కనీస సోయి లేదని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి తన కుర్చీని కాపాడుకోవడానికి 70 సార్లు ఢిల్లీ చుట్టూ తిరగడంపై ఉన్న శ్రద్ధలో ఒక్క శాతం కూడా రైతులపై పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తీవ్రతకు, వడదెబ్బకు తోడు ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం వల్ల దాదాపు 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని లేఖలో పేర్కొన్నారు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా ఎక్కడ చూసినా రోజుకు కనీసం ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదని, అడపాదడపా కొనే చోట కూడా క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచే రూ. 50 డిపాజిట్ వసూలు చేసే దుస్థితి తేవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ మూడు నెలల ముందే ప్రణాళికలు వేసి, కరోనా కష్టకాలంలోనూ రైతుల కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా భరోసా ఇచ్చారని కేటీఆర్ నీపేర్కొన్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకోవడానికి కనీసం టార్పాలిన్లు కూడా సమకూర్చలేకపోతోందని, దీనివల్ల రైతులు కళ్లముందే ధాన్యం కొట్టుకుపోతుంటే నిస్సహాయ స్థితిలో ఉన్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పంటలకు బోనస్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని, కనీసం మద్దతు ధరకు కొనుగోళ్లు కూడా చేయలేకపోతే 60 లక్షల మంది రైతులకు ముఖ్యమంత్రి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు, రాస్తారోకో జరగని రహదారి లేదన్న కేటీఆర్... ఇవాళ బూతులు తిడుతున్న రైతులే రేపు కాంగ్రెస్ సర్కారుకు వాతలు పెడతారని అన్నారు. అన్నదాతల చేతిలోనే ఈ ప్రభుత్వ కౌంట్‌డౌన్ మొదలైందని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని, లేనిపక్షంలో చరిత్రలో రేవంత్ రెడ్డి ఎప్పటికీ ఒక 'రైతు ద్రోహి'గానే మిగిలిపోతారని హెచ్చరికలు చేశారు.

## 'స్త్రీ శక్తి' థీమ్‌తో 2026 మహానాడు నిర్వహణ

ప్రజలకు తెలియజేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సూచించారు. మహిళల భాగస్వామ్యంతోనే ప్రతి సంక్షేమ పథకాన్ని రూపొందించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, యువతకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలపై మహానాడులో సమగ్ర చర్చ జరగాలని దిశానిర్దేశర చేశారు.తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం గురువారం మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది. నూతన కార్యవర్గం, పొలిట్‌బ్యూరో నియామకం తర్వాత తొలిసారి ఈ భేటీ జరిగింది. ఈ సమావేశానికి వర్చువల్‌గా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ భేటీలో మహానాడు నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మహానాడు వేదికగా చేపట్టాల్సిన తీర్మానాలు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారంపై విస్తృతంగా చర్చించారు. ఈసారి మహానాడులో మొత్తం 20 కీలక తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 10 తీర్మానాలు, తెలంగాణకు సంబంధించిన 4 తీర్మానాలు, అండమాన్‌కు సంబంధించిన ఒక తీర్మానం, ఉమ్మడి అంశాలపై 4 తీర్మానాలు, రాజకీయ తీర్మానాలు ఉండనున్నాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెట్టుబడులు, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లేలా మహానాడును నిర్వహించాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమానికి రెండు రోజుల ముందే ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ అగ్రనాయకత్వం నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు అందరినీ మహానాడులో భాగస్వాములను చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహానాడు ప్రారంభానికి ముందు రాష్ట్రంలోని అన్ని క్లస్టర్లలో దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు విగ్రహాలకు నివాళులు అర్పించి కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించారు. అలాగే ఎన్టీఆర్ సిద్ధాంతాలు, తెలుగుదేశం పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేసేలా ప్రత్యేక ప్రజెంటేషన్లు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ ఆవిర్భావం నుంచి జరిగిన రాజకీయ, సామాజిక మార్పులను మహానాడు వేదికగా ప్రదర్శించాలని సీఎం మార్గనిర్దేశర చేశారు.పొలిట్ బ్యూరో సమావేశంలో వైసీపీపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టిస్తున్న 'గొడ్డలి పార్టీ కుట్రలను' మహానాడు వేదికగా ప్రజల ముందుంచాలని నిర్ణయించారు. అలాగే 'నా దేశం-నా బాధ్యత' పేరుతో పొదుపు చర్యలు, సామాజిక బాధ్యతలపై ప్రత్యేక చర్చలు నిర్వహించనున్నారు.

## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందుజాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో కేంద్రం అప్రమత్త చర్యలు ప్రారంభించింది. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్, అనుమానితులను క్వారంటైన్‌లో ఉంచడం, ప్రత్యేక పరీక్షా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై రాష్ట్రాలకు వివరణాత్మక మార్గదర్శకాలు పంపింది. అదేవిధంగా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించింది. గతంలో అంటువ్యాధుల సమయంలో అమలు చేసిన విధానాలను మళ్లీ కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది.ప్రస్తుతం ఆఫ్రికా దేశమైన డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. అక్కడ అనేక కేసులు నమోదయ్యాయి.

# స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం





### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే21:** స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం మనీ మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి అన్నారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లో రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత భారత మాజీ ప్రధాని దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమణి కొనియాడారు.దేశ సమగ్రత ,శాంతి,ప్రజాస్వామ్య విలువల పరి రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్న సందర్భంగా ప్రతి భారతీయుడు హింసకు వ్యతిరేకంగా శాంతి,సామరస్యం, సౌభ్రావుతత్వాన్ని పరిరక్షించాలని అన్నారు.పేద ప్రజల సంక్షేమమే అసలైన రాజకీయమని నమ్మిన రాజీవ్ గాంధీ ఆశయాలను కోన సాగించడమే కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త బాధ్యత అన్నారు.ఆయన దేశ ప్రధానిగా ఉన్నప్పుడు చేపట్టిన విప్లవాత్మకమైన సంస్కరణలు .అభివృద్ధి సంక్షేమ పథకాలను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మెన్ లక్ష్మీ రాజు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్,జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్,నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ,గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి,రెడ్డి పల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హత్నూరలో ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యంపై కలెక్టర్ సీరియస్

## డి.సి.ఓ, హత్నూర ఎంపీడీవో, ఏపీఎంలకు షోకాజ్ నోటీసులు జారీ

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిక

**ప్రభాత సూర్య హత్నూర మే 21:** హత్నూర మండలంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చోటుచేసుకున్న నిర్లక్ష్యం, సమన్వయ లోపాల పర్యవేక్షణలో వైఫల్యాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, హత్నూర ఎంపీడీవో బి.శంకర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజశేఖర్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.హత్నూర మండలంలో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు సంతృప్తికరంగా నిర్వహించబడటం లేదని గుర్తించామని, కొనుగోలు కేంద్రాల వద్ద పర్యవేక్షణ, మానిటరింగ్, సమన్వయంలో తీవ్ర లోపాలు ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఫీల్డ్ స్థాయిలో సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడం, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యాలు చోటుచేసుకోవడం,



సంబంధిత శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయం లోపించడం వల్ల కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతున్నట్లు గుర్తించామన్నారు ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, మూడు రోజుల లోగా తమ వివరణ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# గణేష్ గడ్డ దేవాలయానికి ప్రత్యేక ర్యాంపు





### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### జాతీయ రహదారి విస్తరణ అధికారులతో సమీక్ష..

**పటాన్చెరు, మే 21,ప్రభాత సూర్య :** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం లో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక గణపతి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ర్యాంపు, మెట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం జాతీయ రహదారి విస్తరణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, ఆలయ కమిటీ పాలకవర్గం, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి దేవాలయం సమీపంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే గణేష్ గడ్డ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందని తెలిపారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గుడి సమీపంలో చేపడుతున్న పనుల మూలంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ రహదారి నుండి నేరుగా దేవాలయం పరిసరాల్లోకి వచ్చే విధంగా ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు, స్వాగత తోరణం నుండి ఆలయం వరకు మెట్ల నిర్మాణం, నూతన ఆర్చి,.గుడి చుట్టూ 50 అడుగుల సామర్థ్యంతో సిసి ఫ్లోరింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పైన పేర్కొన్న పనులన్నీ పూర్తి చేయాలని జాతీయ రహదారుల డిఈ రామకృష్ణను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకపోతే.. గుడి సమీపంలో అండర్ పాసెజ్ సైతం నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, స్థానిక కౌన్సిలర్లు రాజు, లత, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఈవో లావణ్య, సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, శ్రీకాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల ఓటర్లపై SIR ఎఫెక్ట్!

## తెలంగాణ రాజకీయాల్లో ముమ్మర చర్చ



**కుత్బుల్లాపూర్, మే 21 (ప్రభాత సూర్య):** తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (Special Intensive Revision - SIR) ప్రక్రియ స్థానిక రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీసింది. ఈ 'హ×=' గనుక పూర్తిస్థాయిలో అమలుల్లోకి వస్తే, తెలంగాణలో నివసిస్తూ పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో కూడా ఓటు హక్కు కలిగి ఉన్న వారి వివరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుత ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి దేశంలో ఏదో ఒక చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలి. ఈ నేపథ్యంలో, డబుల్ ఓటర్ల గుర్తింపు మరియు వారి ధృవీకరణ ప్రక్రియ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ప్రస్తుతం భాగ్యనగరంతో పాటు రాష్ట్రంలోని పలు కీలక ప్రాంతాల్లో నివసిస్తూ, ఇంకా తమ పాత రాష్ట్రాల్లోనే ఓటు హక్కును కొనసాగిస్తున్న వారి సంఖ్యపై భిన్నమైన అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) అమలు ద్వారా ఇటువంటి డూప్లికేట్ ఓటర్ల జాబితాల పరిశీలన మరింత వేగవంతం కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు (దీూం) నిర్వహించే నివాస ధృవీకరణ, డాక్యుమెంట్ల పరిశీలన ఆధారంగానే ఎన్నికల అధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నారు.


**రాజకీయ సమీకరణాలపై ప్రభావం?**

ఈ పరిణామం తెలంగాణలోని స్థానిక రాజకీయ సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపబోతోందనే అంశంపై ప్రధాన రాజకీయ పార్టీల మధ్య అంతర్గత చర్చలు మొదలయ్యాయి. అసలు తెలంగాణ రాష్ట్రంలో ఈ 'హ×=' ప్రక్రియను పూర్తిస్థాయిలో ఎలా అమలు చేయబోతున్నారు? క్షేత్రస్థాయి పరిశీలన ఎలా సాగుతుంది? అనే అంశాలపై సర్వత్రా ఆసక్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మూలాలు ఉన్న ఓటర్లు అధిక సంఖ్యలో నివసించే హైదరాబాద్ పరిసర ప్రాంతాలైన కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి వంటి నియోజకవర్గాలతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నియోజకవర్గాలలో కూడా ఈ అంశంపై ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అయితే ఎన్నికల అధికారులు మాత్రం తుది నిర్ణయాలు పూర్తిగా నిబంధనలకు లోబడి, పారదర్శకమైన ధృవీకరణ ప్రక్రియ ఆధారంగానే జరుగుతాయని స్పష్టం చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాకుండా, ఎక్కడా దుర్వినియోగం కాకుండా చూడటమే ఈ SIR ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొంటున్నారు.


# అమెరికాలో ఆలేరు యువతికి అరుదైన గౌరవం

## న్యూ జెర్సీలో బొట్ల అక్షయకు మాస్టర్స్ డిగ్రీ పట్టా ప్రదానం

## కుమార్తె విజయంపై ఆనందం వ్యక్తం చేసిన మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్--పద్మజ దంపతులు




**ఆలేరు, ప్రభాత సూర్య:21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్ -- బొట్ల పద్మజ దంపతుల కుమార్తె బొట్ల అక్షయ అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకుని కుటుంబ సభ్యులకు, స్వగ్రామానికి గర్వకారణంగా నిలిచారు.అమెరికాలోని న్యూ జెర్సీ సిటీలో ఉన్న స్టీవెన్సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీలో నిర్వహించిన



గ్రాడ్యుయేషన్ వేడుకల్లో అక్షయకు బిజినెస్ మేనేజ్మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ పట్టాను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల పరమేశ్వర్ -- పద్మజ దంపతులు పాల్గొని తమ కుమార్తె ఉన్నత విద్యలో సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షయ చిన్నప్పటి నుంచే చదువుపై ప్రత్యేక ఆసక్తి కనబరిచేదని, కష్టపడి చదివి విదేశాల్లో మాస్టర్స్ డిగ్రీ సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కుమార్తె మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## 100 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ మే 21:-( ప్రభాత సూర్య) బీ** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన 100 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ లబ్ది దారుల కుటుంబ సభ్యులకు, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి, తహసీల్దార్ పి.శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఇంచార్జులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# మర్రిగూడ నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బి. రాంబాబు

**మర్రిగూడ మే 21 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండల కేంద్రంలో మిర్యాలగూడ టూ టౌన్ ఎస్సై గా అక్కడనుండి బదిలీ అయి మర్రిగూడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బి రాంబాబు గురువారం రోజున పదవీ బాధ్యతలు స్వీకరించారు ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ లాంటి కీలక ప్రాంతంలో పనిచేసిన అనుభవం ఉన్న ఎస్సై రాంబాబు రాకతో మర్రిగూడ పరిధిలో నేరాల నియంత్రణ ఫ్రెండ్లీ పోలీసింగ్ మరింత మెరుగవుతుందని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ ప్రజల రక్షణకు ప్రధమ ప్రాధాన్యత ఇస్తానని ఆయన అన్నారు పలువురు నాయకులు ఎస్సై గారిని శాలువాలలో సత్కరించారు ఇక్కడ పని చేసిన ఎస్సై మునగాల కృష్ణారెడ్డి ని వి ఆర్ కు అటాచ్ చేశారు

# వానాకాలం వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలి

## యూరియా బుకింగ్ యాప్ రద్దు చేయాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు నాయకులు మల్లేష్.



**మిర్యాలగూడ మే 21:-( ప్రభాత సూర్య)** :వానాకాలం సాగు ప్రణాళిక ప్రకటించడంతోపాటు యూరియా కొనుగోలు బుకింగ్ యాప్ ను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు నాయకులు డబ్బికార్ మల్లేష్ కోరారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులను దివాలాకోరు విధానాలకు కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని అందులో భాగంగా ఎరువుల ధరలను పెంచాన్నారు. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక రూపొందించలేదని ఎరువుల సబ్సిడీలపై ప్రకటన చేయలేదని అన్నారు. ఇప్పటికే యురియా యాప్ ను ప్రవేశపెట్టి రైతాంగాన్ని ఇబ్బంది పరుస్తుందని ఇలాంటి రైతు వ్యతిరేక విధానం పాల్పడితే తాము పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. వానకాలపు సీజన్ ప్రారంభమవుతుందని అందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా నాసిరకం విత్తనాలు మార్కెట్లోకి రాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ నెల 24న రోహిణి కార్తీ ప్రవేశించడం ఆ తర్వాత రాష్ట్రంలోకి ఋతుపవనాలు ప్రవేశించి వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంటున్నదని తెలిపారు. . రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం బ్యాంకు లావాదేవీలు 40శాతం వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు ఇవ్వాలని నిబంధన ఉందన్నారు. నిబంధనను అమలు చేయకపోవడం విచారకర విషయమన్నారు. దీంతోపాటుగా మార్కెట్ కు వచ్చిన ధాన్యం రోజుల తరబడి కొనుగోలు చేయకుండా కాలయాపనలు చేస్తున్నారని అన్నారు. గోనె సంచులు, లారీలు, గోదాములు అందుబాటులో లేవని కారణం చూపటం సరి కాదన్నారు. తమది రైతు అనుకూల ప్రభుత్వామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పటం వరకు మాత్రమే పరిమితమవుతున్నారని ఆచరణలో అమలు చేయడం లేదని వారు విమర్శించారు. దేశానికి వెన్నుముక్కైన రైతన్నను ఆదుకునేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డిలు పాల్గొన్నారు

# వడ్డేపల్లిలో కుల బహిష్కరణ కలకలం

## కూతురు కాపురం వివాదం పేరుతో ఒంటరి మహిళపై కుల పెద్దల 'తీర్పు'

## రూ.3 లక్షలు కట్టాలి... లేదంటే ఇల్లు ఇవ్వాలా ..?


- చెల్లించలేకపోతే ఇల్లు రాసివ్వాలని ఒత్తిడి చేస్తున్న కుల పెద్దలు
- కుటుంబ వివాదంలో ఒంటరి మహిళే బలి..?
- రాతియుగ తీర్పులా... గ్రామంలో సామాజిక ఒత్తిడి..?
- కూతురు నిర్ణయానికి తల్లికి శిక్ష ఎందుకు..?
- నిరు పేద మహిళపై కుల పెద్దల 'హుకుం' ఎందుకు..?
- బతుకుదెరువు కష్టాల్లో ఉన్న మహిళకు భారీ జరిమానా..?
- కులం నుంచి వెలివేత... రక్షణ కోరిన వృద్ధురాలు
- చట్టం ముందు కుల తీర్పులు చెల్లుతాయా..?
- కుటుంబ వ్యవహారాల్లో జోక్యం చేసి సామాజిక ఒత్తిడి తెచ్చారంటూ విమర్శలు
- బాధిత మహిళకు రక్షణ ఎవరు కల్పిస్తారు..?
- అధికారులు స్పందించాలని తనకు రక్షణ కల్పించాలని బాధితురాలి విజ్ఞప్తి



**ప్రభాత సూర్య నర్సాపూర్ మే 21:** వడ్డేపల్లి గ్రామంలో కుల బహిష్కరణ ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. కుటుంబ తగాదాలను కారణంగా చూపుతూ కొందరు కుల పెద్దలు ఒక ఒంటరి వృద్ధ మహిళపై సామాజిక ఒత్తిడి తీసుకొచ్చారని బాధితురాలు ఆరోపిస్తోంది. తన కూతురు కాపురానికి వెళ్లకపోవడాన్ని కారణంగా చూపి తనపై అన్యాయ నిర్ణయాలు తీసుకున్నారని ఆమె వాపోయింది. బాధితురాలు ముక్కగల్ల మానెమ్మ కథనం ప్రకారం, కూతురుకి గత ఆరునెలల క్రితం పెళ్లి అయిందని దాంపత్య జీవితం సవ్యంగా సాగకపోవడంతో ఏర్పడిన కుటుంబ వివాదంలో తనకు నేరుగా సంబంధం లేకపోయినా తనను కులం నుంచి బహిష్కరించినట్లు ప్రకటించారని తెలిపింది. అంతేకాక రూ.3 లక్షల జరిమానా విధించి, చెల్లించలేకపోతే ఇంటిని రాసివ్వాలని కుల పెద్దలు తన పై ఒత్తిడి తెచ్చినట్టు ఆరోపించింది. దారిద్ర్య రేఖకు దిగువన జీవనం సాగిస్తున్న తాను అంత పెద్ద మొత్తాన్ని ఎలా చెల్లించగలనని బాధితురాలు ప్రశ్నిస్తోంది. గతంలో కూడా తన కుమారుడిపై చిన్న కారణాలతో దాడి చేశారని ఆమె ఆరోపించింది. తనకు భర్త లేదని కొడుకు ఉన్నా వాడు లేనట్టే నని తెలిపింది. తాను అత్యంత పేదరికంలో జీవిస్తున్నానని తెలిపింది. అయితే కుల పెద్దలు తన కుటుంబం పై కావాలనే కుట్రలు పన్ని తన ఇల్లును గుంజుకోవాలని చూస్తున్నారని ఆరోపించింది. "కూతురు కాపురానికి వెళ్లకపోతే ఒక వృద్ధ మహిళా తల్లి ఏం చేయగలదు..? కుటుంబ సమస్యకు తల్లిని ఎందుకు శిక్షిస్తున్నారు..?" అంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై గ్రామంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాల్లో జోక్యం చేసుకుని సామాజిక శిక్షలు విధించడం చట్టబద్ధమా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. తనకు జరిగిన అవమానంపై విచారణ జరిపి, కుల బహిష్కరణకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు రక్షణ కల్పించాలని బాధిత మహిళ సంబంధిత అధికారులను కోరింది.ఇవి బాధితురాలు చేసిన ఆరోపణలు మాత్రమే. అధికారుల విచారణ అనంతరం వాస్తవాలు నిర్ధారణ కావాల్సి ఉంది.

# ప్రజా కళా ఉద్యమాల బలోపేతమే లక్ష్యం





**ఆలేరు మే 21 ప్రభాత సూర్య.:** ఆలేరు పట్టణ కేంద్రంలో జరిగిన తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా మూడో మహాసభలకు కళాకారులు ప్రజాసంఘాల నాయకులు సాంస్కృతిక కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. మహాసభలను విప్లవ గీతాలు డప్పుల నృత్యాలు జానపద కళారూపాలతో ప్రారంభించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను కళారూపాల ద్వారా సమాజం ముందుకు తీసుకురావడంలో ప్రజానాట్యమండలి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సామాజిక అసమానతలు రైతు కూలీల సమస్యలు కార్మిక వర్గ పోరాటాలు ప్రజాస్వామ్య హక్కులు పరిరక్షణ కోసం కళాకారుల ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న మతవిద్వేషాలు ,కార్పొరేట్ సంస్కృతి, ప్రజా కలలపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ కళలకు పునర్జీవం పోసి యువతను ప్రజాకళ ఉద్యమాల వైపు తీసుకురావాలని తీర్మానించారు. మహాసభల్లో గత కమిటీ సమీక్ష నిర్వహించి రాబోయే కాలానికి కార్యచరణ ప్రణాళికను ఆమోదించారు. జిల్లాలో ప్రతి మండలంలో ప్రజా కళా బృందాలను ఏర్పాటు చేసి సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కలకొండ సంజీవ, జిల్లా అధ్యక్షుడిగా బుసి పాక నరసింహ, ఉపాధ్యక్షులుగా పోతు ప్రవీణ్, ఇంజ హేమలత, మనోహర, ప్రధాన కార్యదర్శిగా చెక్క వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా కట్ల యాదగిరి, సోమ నరసయ్య, కందుకూరి వెంకన్న, కోశాధికారిగా పోచయ్య 31 మందితో కూడిన నూతన కమిటీని సభలో పాల్గొన్న ప్రతినిధులు ఘనంగా అభినందనలు తెలిపారు. ప్రజల బాటలోనే ప్రజా కళా ఉద్యమం కొనసాగుతుందని అణగారిన వర్గాల గొంతుకగా తెలంగాణ ప్రజానాట్యమండలి నిలుస్తుందని నూతన కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈనెల 25 26 తేదీలలో హైదరాబాదులో జరిగే తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాలుగో మహాసభలకు ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# గీతంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ సదస్సు

## ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అరవింద్ సహాయ్, ముఖ్య వక్తగా డాక్టర్ ఇమంది శంకరరావు

**పటాన్చెరు,మే 21,ప్రభాత సూర్య:** భారతదేశంలో ప్రాక్టీస్-ఆధారిత విద్య యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ బిజినెస్ జూన్ 26-27 తేదీలలో పాప్ కాన్ 2026 పేరిట ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ రెండు రోజుల సదస్సును నిర్వహించనుంది. ఆచరణాత్మక విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణుల కోసం భారతదేశపు మొట్టమొదటి ప్రత్యేక సదస్సుగా దీనిని అభివర్ణిస్తూ, గీతం సెంటర్ ఫర్ బిజినెస్ ఎంగేజ్ మెంట్ చైర్ పర్సన్ డాక్టర్ జోసెఫ్ పాల్ గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సు దేశంలో ఆచరణాత్మక విద్యావేత్తల కోసం ఒక జాతీయ ఉద్యమానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సుకు మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ గుర్గావ్ డైరెక్టర్, బిర్లానూ లిమిటెడ్, టాటా ఏఐఏ, మ్యాటర్, బ్రాండ్ స్కేప్స్, వర్ధమాన్ లలో స్వతంత్ర డైరెక్టర్ గా ఉన్న ప్రొఫెసర్ అరవింద్ సహాయ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఎండీఐ గుర్గావ్ మాజీ చైర్మన్, జీఎంఆర్ గ్రూపు స్వతంత్ర డైరెక్టర్ డాక్టర్ ఇమంది శంకరరావు ముఖ్య వక్తగా కీలకోపన్యాసం చేయనున్నట్టు ఆయన తెలియజేశారు. ఆచరణాత్మక విద్యకు భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ నైపుణ్యాన్ని విద్యా రంగానికి తీసుకువచ్చే నిపుణులకు అవసరమైన పరికరాలను అందించడానికి, వారిని అనుసంధానించడానికి, సాధికారత కల్పించడానికి పాప్ కాన్ 2026 రూపొందించామన్నారు. ఈ సదస్సులో ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు, కీలకోపన్యాసాలు, కార్యశాలలు, నెట్ వర్కింగ్ అవకాశాల ద్వారా ఆచరణాత్మక నిపుణులు, విద్యావేత్తల ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని డాక్టర్ జోసెఫ్ తెలిపారు.పరిశ్రమ నుంచి విద్యారంగానికి మారడం, ఆచరణాత్మక నిపుణుల అంతర్దృష్టులను విద్యాపరమైన కఠినత్వంతో అనుసంధానించడం, కేస్ స్టడీస్, కేస్ లెట్లకు సహకరించడం, విద్యా రంగంలో వృత్తి అవకాశాలను అన్వేషించడం, నిర్మాణాత్మక పరివర్తన ప్రణాళికలను రూపొందించడం, ఉన్నత విద్యలో ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను అర్థం చేసుకోవడం వంటివి ఈ సదస్సులోని ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యావేత్తలు, ఆచరణాత్మక నిపుణుల మధ్య పరిచయాలు, సహకారం, పరస్పర సంభాషణకు కూడా వీలుకల్పిస్తుందన్నారు.ఈ సదస్సు ముఖ్యంగా ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీసు, అసిస్టెంట్ లేదా అసోసియేట్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్, అనుబంధ అధ్యాపకులు, అతిథి ఉపన్యాసకులు, బోధనపై ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు, విద్యా రంగంలో వృత్తిని ఆశించే నిపుణులు, కార్పొరేట్ శిక్షకులు, కన్సల్టెంట్లు, అలాగే విద్యా సంస్థల డీన్లు, డైరెక్టర్లు, రిక్రూటర్లకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ జోసెఫ్ పాల్ వివరించారు.ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అలేఖ్య మారంను ఎఎవఎస్త్రఖు౨.వసబ కు ఈ-మెయిల్ ద్వారా కానీ, లేదా 96500 89575కు ఫోన్ చేయడం ద్వారా గానీ సంప్రదించాలని ఆయన సూచించారు.

# నిబంధనలను కాదని ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

## మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో

## ఇసుక అక్రమ రవాణాదారులకు కౌన్సెలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**మిర్యాలగూడ మే 21:-( ప్రభాత సూర్య ):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక రవాణా ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారితో ప్రత్యేక కౌన్సెలింగ్ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. 2024 సంవత్సరంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ.35 కోట్ల ఆదాయం వచ్చిందని, 2025 సంవత్సరంలో అది రూ.43 కోట్లకు పెరిగిందన్నారు. ప్రస్తుతం 2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఇసుక ద్వారానే ప్రభుత్వానికి రూ.83 కోట్ల ఆదాయం సమకూర్చినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా పరిధిలో ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు196 అక్రమ ఇసుక రవాణా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై అత్యంత సీరియస్‌గా ఉందని, చట్టవ్యతిరేకంగా ఇసుక తరలింపుకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించడం, అధిక లోడ్‌తో వాహనాలు నడపడం, నకిలీ బిల్లులతో రవాణా చేయడం వంటి చర్యలు నేరమన్నారు. రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా ఇసుక తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా గురించి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. అక్రమ ఇసుక రవాణా కేసుల్లో ఎలాంటి పైరవీలు, సిఫార్సులు నడవవని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, ఎస్ఐలు లక్ష్మయ్య, కృష్ణయ్య ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మెడలో నుండి బంగారు పుస్తెలతాడు దొంగిలించిన నలుగురు అరెస్టు

## డిఎస్పీ రాజశేఖర్రాజు



**మిర్యాలగూడ, మే 21:- (ప్రభాత సూర్య)** మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలో ముసలమ్మ మెడలోని బంగారు పుస్తేలతాడును దొంగతనం, బైక్ దొంగతనం చేసిన హుజూర్ నగర్ మండలం, వేపలసింగారం గ్రామానికి చెందిన నలుగురు నిందితులను నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలమేరకు అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖరరాజు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన పర్యవేక్షణలో మిర్యాలగూడరూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్ ఆద్వర్యంలో మిర్యాలగూడ రూరల్ పోలీసు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, సిబ్బంది దొంగతనానికి పాల్పడిన నేరస్తులను చాకచక్యంగా పట్టుకొన్నారని తెలిపారు. ఇక మీదట ఇలాంటి చర్యలకు పాల్పడకుండ వారిని పట్టుబడి చేసి పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచడం జరిగినదన్నారు. నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీస్లకు పట్టుబడుతామనే భయాన్ని నేరస్తులకు కలిగించామన్నారు. సూరోజు భార్గవచారి వేపలసింగారం గ్రామం, హుజూర్‌నగర్ మండలం, పటాన్ అష్రఫ్ మిట్టగూడెం గ్రామం, హుజూర్‌నగర్ మండలం, దండగల వినోద్కుమార్ హమాలీ, నివాసం వేపలసింగారం గ్రామం హుజూర్‌నగర్ మండలం, ఎపి రాష్ట్రం దమ్మాలపాడుకు చెందిన శివనాగ మల్లికార్జునరావు హుజూర్నగర్ మండలంలోని వేపలసింగారంలో నివసిస్తున్నాడు. నేరస్తులు జప్తివీరప్పగూడెం లో ఒక నెల రోజుల పాటుగా రెక్కి నిర్వహించి ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలైన బైసిని లక్ష్మమ్మ కిరాణా షాప్ అనునామే ఇంటి వద్ద ఒక్కతే ఉండడం గమనించి ఆమె మెడలో గల బంగారు త్రాడును దొంగలించాలని నిర్ణయించుకున్నారు. వారి పథకంలో భాగంగా ఏప్రిల్ 28న న పై నలుగురు నేరస్తులు జప్తివీరప్పగూడెం గ్రామానికి మోటార్ సైకిళ్ళపై వచ్చి దండగల వినోద్ కుమార్, శివనాగ మల్లిఖార్జునరావులు ఊరి చివర కాపలాకాస్తుండగా, మొదటి ఇద్దరు నేరస్థులైన సూరోజు భార్గవచారి, పటాన్ అశ్రఫ్ లు లక్ష్మమ్మ ఇంటి వద్దకు వెళ్ళి ఆమె షాప్ లో మద్యం త్రాగి 500 నోట్ ను ఆమెకి ఇవ్వగా ఆమె ఇంట్లోకి చిల్లర కోసం వెళ్ళగా ఆమె వెనకాలే వెళ్ళిన సూరోజు భార్గవచారి, పటాన్ అశ్రఫ్ లలో భార్గవచారి ఆమె మెడలో గల బంగారు పూస్తేల తాడును గుంజగా ఆమె అరవడంతో ఆమె మూతిపై భార్గవచారి వత్తగా అశ్రఫ్ ఆమె నోరు మూసి అరిస్తే చంపుతామని బెదిరించి అక్కడి నుండి పారిపోయి ఊరి చివర ఆగి ఉన్న దండగల వినోద్ కుమార్, శివ నాగ మల్లిఖార్జులతో కలిసి అక్కడి నుండి పారిపోయారు. జప్తివీరప్పగూడెంలో వినోద్ కుమార్ బందువులకు సంబంధించిన దిన కార్యక్రమాలకి సూరోజు భార్గవ చారి, పటాన్ అశ్రఫ్ లను వినోద్ కుమార్ రమ్మనగా ఈ నెల 21న సూరోజు భార్గవచారి, పటాన్ అశ్రఫ్ లు మోటార్ సైకిల్ పై వెళ్తూ మార్గమద్యలో చింతపల్లి గ్రామంలో గుంపుల సైదులు రోజు మాదిరి గానే తన స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ టీఎస్ 05 ఇయు 7348 పై కల్లు గీయడానికి వెళ్ళగా ఆ సమయములో సూరోజు భార్గవచారి, పటాన్ అశ్రఫ్ లు మోటార్ సైకిల్ ని దొంగతనం చేసి అక్కడి నుండి పారిపోయారు. నేరపరిశోధనలో భాగంగా గురువారం ఉదయం దొంగతనం చేసిన బంగారు పూస్తేలతాడును అమ్ముకొని డబ్బులు పంచుకుందామని మిర్యాలగూడకు వస్తుండగా నమ్మదగిన సమాచారం ప్రకారం కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి ఆలగడప టోల్ గెట్ వద్ద నలుగురు వ్యక్తులను పట్టుకుని వారి నుండి బంగారు పూస్తేల తాడు, 3 మోటార్ సైకిల్స్,5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు.

# ప్రతిఘటన పోరాటయోధుడు, జనహృదయ నేత జలగం జనార్ధన్ కు విప్లవ జోహార్లు..



**ఆలేరు మే 21 ప్రభాత సూర్య..:** సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్ఈ దేశంలో దోపిడీ, పీడనలు పోయి సమసమాజం రావాలని, దానికోసం తుపాకీ పట్టి పోరాటం చేసిన ప్రతిఘటన పోరాట వీరుడు జలగం జనార్ధన్ అలియాస్ జెన్ను సార్ అని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్ అన్నారు. జెన్ను సార్ 5వ వర్ధంతి సందర్భంగా ఆలేరు మండలం మందనపల్లిలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా జెన్ను సార్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజల జీవితాలు మారాలంటే, ఈ దేశంలో సమసమాజం రావాలనీ, ఒక మనిషి మరొక మనిషిని, ఒక వర్గం మరొక వర్గాన్ని దోపిడీ చేసే ఈ దోపిడీ వ్యవస్థ పోయి, శ్రమకు తగ్గ ఫలితం వచ్చి అందరూ సమానమే అనే వ్యవస్థ రావాలని తన జీవితాంతం పోరాడిన మహా విప్లవ నేత జలగం జనార్ధన్ అని అన్నారు. ప్రస్తుత సూర్యపేట జిల్లాలోని ఏపూరు గ్రామంలో పుట్టిన జెన్ను సార్ చిన్నతనంలోనే విప్లవం వైపు ఆకర్షితులై చనిపోయే వరకు తను నమ్మిన పంథాతోనే బ్రతికాడని, కార్యకర్తగా అజ్ఞాత జీవితంలోకి వెళ్లి నాయకుడిగా బయటికి వచ్చాడని, 14 సంవత్సరాలు విరామం కోరకుండా అజ్ఞాత జీవితం గడిపాడని, పార్టీని బలోపేతం చేయడం కోసం ఎంత గానో శ్రమించాడని, ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పార్టీకి పెద్ద దిక్కుగా ఉండి, ఎక్కడ ఏ కార్యకర్తకు సమస్య వచ్చినా తను ఆ చోటుకు వెళ్లేవాడని, జెన్ను సార్ ప్రజలకు ఒక ధైర్యం అని అన్నారు. దేశంలో రోజురోజుకూ బీజేపీ నాయకత్వంలో పెరిగిపోతున్న అంతరాలు, విద్వేషాలు కుల మత రాజకీయాలను ఎదిరించాలంటే బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని, మణిపూర్ మండిపోతుంటే కళ్ళు మూసుకొని అక్కడి అమయాక జనాలను చంపుతున్నా ఏ మీడియా దాన్ని చూపించదని, కాబట్టి ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత ఇవాళ కమ్యూనిస్టుల మీద, విప్లవ కారుల మీద ఉందని, కాబట్టి ప్రజలని చైతన్య పరిచి పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని, ఆ దిశగా మన చర్యలు ఉంటేనే జెన్ను సార్ విప్లవ ఆశయాన్ని సాధించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.భిక్షపతి, సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు కళ్లెపు అడివయ్య, ఆర్.సీత, మందనపల్లి ఉప సర్పంచ్ పద్మ శశిరేఖ, బేజాడి కుమార్, ఇక్కిరి సహదేవ్, తమ్మడి మాధవి, తమ్మడి ఉమా, చిర బోయిన రాజయ్య, పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, ఎం.మోతీలాల్, చిర బోయిన కొమురయ్య, ఎం.బాల మల్లేష్, ఎం.సిద్దేశ్వర్, బర్మ బాబు, సాదుల శ్రీకాంత్, కట్టా సమరసింహారెడ్డి, ఆర్.ఉదయ్, తమ్మడి అంజయ్య, తమ్మడి రమేష్, ఎర్ర మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, శికిలం కుమారస్వామి, గడ్డం మంకయ్య, పంజాల మురళి, ఎం.ప్రవీణ్, యెల గందుల సిద్దులు, కర్రె స్వామి, పి.శివ, యెర్రం బెల్లి ఐలయ్య, ఊరడి రామ చంద్రు, చింతకింది సత్యనారాయణ, పోతగల్ల నర్సింహా, గోరుగంటి ముత్యాలు, పెండ్యాల శ్రీను, కడకంచి బీరయ్య, కె.సత్యనారాయణ, కుర్రి సత్యనారాయణ, కడకంచి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులు వేసవి క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి :డీఇఓ బిక్షపతి

**మిర్యాలగూడ మే 21:-( ప్రభాత సూర్య):** పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు వేసవి క్యాంపును సద్వినియోగపరచుకోవాలని నల్గొండ జిల్లా విద్యా శాఖాధికారి బొల్లారం బిక్షపతి పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం డీఇఓ బిక్షపతి సందర్శించి విద్యార్థులు ఫెయిలయిన సబ్జెక్టులలో సందేహాలను ఉపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకోవాలన్నారు. అడ్వాన్స్ సప్లమెంటరీలో ఉత్తీర్ణులై ఉన్నత చదువులు చదువుకోవచ్చన్నారు. ఓటమి విజయానికి నాంది అవుతుందని, మనసుపెట్టి చదివితే గొప్ప ప్రయోజకులు అవుతారన్నారు. వేసవి శిక్షణలో పాల్గొనే విద్యార్థులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రతిరోజు పెరుగన్నం పంపిణీ చేయడం అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నల్గొండ జిల్లా ఆర్థిక గణాంక అధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, కోర్సు నిర్వాహకులు కర్ర కృష్ణకాంత్ నాయక్ లున్నారు.

## మంచాలలో చైన్‌స్నాచింగ్ కేసు ఛేదన

నిందితుడు అరెస్ట్ -- 30 గ్రాముల బంగారు ఆభరణం స్వాధీనం



**ఇబ్రహీంపట్నం:** ప్రభాత సూర్య ప్రతినిధి మే 21: మంచాల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న చైన్‌స్నాచింగ్ ఘటనలను పోలీసులు ఛేదించి ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 30 గ్రాముల బరువున్న బంగారు పూసల తాడు, పూసలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని చీమలగడ్డకు చెందిన బాణాల హరిచంద్ర ప్రసాద్ (19) ఆర్థిక ఇబ్బందులు, మద్యం అలవాటు కారణంగా ఒంటరిగా ఉన్న మహిళలు, వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకొని చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నట్లు విచారణలో ఒప్పుకున్నాడు. ఈ నెల 4న చీదేడ్ గ్రామ శివారులో ఓ మహిళ మెడలో ఉన్న బంగారు పూసల తాడును లాక్కొని పరారైనట్లు పోలీసులు గుర్తించారు. అలాగే ఈ నెల 11న తన బంధువు గౌరారపు రాముతో కలిసి యర్రగడ్డలగూడెం గ్రామంలో ఓ వృద్ధ మహిళ మెడలోని పూసల తాడును అపహరించినట్లు వెల్లడైంది. ఇదిలా ఉండగా, గురువారం అగపల్లి ఎక్స్‌రోడ్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో నిందితుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా నేరాలను అంగీకరించినట్లు తెలిపారు. అనంతరం అతని వద్ద నుంచి దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని మంచాల పోలీసులు తెలిపారు.

## వెల్మకన్నె గ్రామానికి చెందిన షేక్.హుస్సేన్.కుటుంబానికి ఆర్థిక సహాయం అందించండి



గట్టుపల్ ప్రభాత.సూర్య మే 21గట్టుప్పల్ మండలం.వెల్మకన్నె గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ పాపకు బిబి కి.జరిగిన దురదృష్టకరమైన ఫైర్ యాక్సిడెంట్ కారణంగా ఆమె ఉదర భాగం తీవ్రంగా కాలిపోయింది. ఇప్పటికే చికిత్స మరియు ఆపరేషన్ కోసం సుమారు ?6,00,000 వరకు ఖర్చు అయ్యింది. అయినప్పటికీ చిన్నారి పూర్తిగా కోలుకునే పరిస్థితిలో ఇంకా లేదు. వైద్య చికిత్స కొనసాగించాల్సిన అవసరం ఉంది. ఈ క్లిష్ట సమయంలో రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఫౌండేషన్ చైర్మన్. దాతలు, మంచి మనసున్న వారు ముందుకు వచ్చి చిన్నారికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని. మీ సహాయం కూడా ఆ కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది.

# వెల్మకన్నెలో ఘనంగా 'జల సంరక్షణ - జన భాగస్వామ్యం' కార్యక్రమం

**గట్టుపల్ ప్రభాత సూర్య మే. 21** గట్టుప్పల్.మండల పరిధి లోని వెల్మకన్నె గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం 'జల శక్తి అభియాన్ - జల్ సంచయ్ నుండి జన భాగస్వామ్యం' అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భవిష్యత్ తరాలకు నీటి భద్రతను అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ అవగాహన సదస్సులో స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ముఖ్య అతిథులు.గ్రామ సర్పంచ్ శ్రీమతి రావుల స్వప్న రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ప్రీణా) మండల పరిషత్ విద్యాధికారి (వీణా) మరియు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొని జల సంరక్షణ యొక్క ప్రాధాన్యతను వివరించారు.కార్యక్రమ విశేషాలునీటి పొదుపు.వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం ద్వారా భూగర్భ జల మట్టాన్ని ఎలా పెంచుకోవచ్చో అధికారుల ప్రజలకు వివరించారు.ప్రజల భాగస్వామ్యం 'జన భాగస్వామ్యం' అంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటిని పొదుపు చేయాలని, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ కోరారు.ఉపాధి హామీ అనుసంధానం జల శక్తి అభియాన్ పనులను ఉపాధి హామీ పథకంతో అనుసంధానించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగనబోయిన మహేష్.గ్రామ పంచాయతీ



కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నీటిని వృథా చేయకుండా కాపాడుకుంటామని ఈ సందర్భంగా అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు.



## కేటీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మల్లయ్య

**హైదరాబాద్ నందినగర్ లోని నివాసంలో కేటీఆర్ ను కలిసిన కోదాడ మాజీ ఎమ్మెల్యే**

**పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదుపై చర్చించిన నేతలు**

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ఎండగట్టాలన్న కేటీఆర్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నందినగర్ లో ఉన్న నివాసంలో కేటీఆర్‌ను కలిశారు. కోదాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, త్వరలో జరగనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై వీరి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిని మల్లయ్య యాదవ్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, అరాచకాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుంచి పార్టీ పటిష్ఠ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యేకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.

## రేవంత్ అబద్ధం చెప్పారా లేక బండి సంజయ్ అబద్ధం చెప్పారా?: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**తన కొడుకుని తానే పోలీసులకు అప్పగించానన్న బండి సంజయ్**

**భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారన్న రేవంత్ రెడ్డి**

**ఇద్దరిలో ఎవరు చెప్పింది నిజమన్న ప్రవీణ్ కుమార్**



పోక్సో కేసు నిందితుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ అరెస్ట్ వ్యవహారం ఒక పెద్ద రాజకీయ రచ్చకు దారితీసింది. ఈ అరెస్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అసలు జరిగింది పోలీసు అరెస్ట్ కాదా? లాయర్ల సమక్షంలో జరిగిన సరెండరా? ఏది నిజం? అని ప్రశ్నించారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అబద్ధం చెబుతున్నారా.. లేక కేంద్ర మంత్రి బండి సంజయ్ అబద్ధం చెబుతున్నారా? అని ఆయన నిలదీశారు. అసలేం జరిగిందంటే... ఈరోజు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... "రోడ్డు మధ్యలో నాకాబందీ నిర్వహించి మరీ బండి భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో రాజకీయం లేదు, పోలీసుల మాట నమ్మాలి" అని స్పష్టం చేశారు. దీనికి భిన్నంగా నిన్న బండి సంజయ్ స్పందించారు. "నేనొక బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రిగా, రాజకీయ నాయకుడిగా నా కొడుకును నేనే నా లాయర్ల ద్వారా పోలీసులకు సరెండర్ చేశాను" అని చాలా స్పష్టంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో "మనం రాష్ట్ర ముఖ్యమంత్రిని నమ్మాలా? లేక దేశ హోంశాఖ సహాయ మంత్రిని నమ్మాలా?" అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## మెదక్ జిల్లాలో కంటైనర్‌లో మంటలు.. కొత్త కార్లు దగ్ధం

**కంటైనర్‌లోని ఎనిమిది కార్లు దగ్ధం**

**తూప్రాన్ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై కంటైనర్ కు మంటలు**

**జాతీయ రహదారిపై కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం**



తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో కంటైనర్‌లో మంటలు చెలరేగి కొత్త కార్లు దగ్ధమయ్యాయి. 8 కొత్త కార్లతో కూడిన కంటైనర్ కామారెడ్డి నుంచి హైదరాబాద్ వెళుతోంది. తూప్రాన్ సమీపంలో 44వ జాతీయ రహదారిపై అకస్మాత్తుగా మంటలు వచ్చి కంటైనర్ కాలిపోయింది. ఈ ఘటనలో అందులోని పది కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లారీలో కొత్తగా తరలిస్తున్న ఎనిమిది మారుతీ కార్లు ఉన్నాయి. మంటలు ఒక్కసారిగా వ్యాపించి కంటైనర్‌తో పాటు అన్ని కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. కంటైనర్ దగ్ధం కావడం చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. కానీ అప్పటికే కంటైనర్, కార్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా ఈ జాతీయ రహదారిపై కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.

## మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయం చేస్తే సహించం: రేవంత్ రెడ్డి

**రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన రేవంత్ రెడ్డి**

**స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లకు నాంది పలికింది రాజీవ్ అని కితాబు**

**సోనియాగాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్య**



మహిళా రిజర్వేషన్ల ముసుగులో కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని, తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ బిల్లుకు ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన స్పష్టం చేశారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. ఈ దేశంలో స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లకు నాంది పలికిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ స్ఫూర్తితోనే పార్లమెంట్, అసెంబ్లీలలోనూ మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలన్నారు. భారతదేశానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, టెలికాం విప్లవాన్ని పరిచయం చేసి ప్రపంచ పటంలో దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని రేవంత్ కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సరళీకృత విధానాలే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాయని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాంతానికి, గాంధీ కుటుంబానికి మధ్య దశాబ్దాల కాలంగా ఒక అవినాభావ సంబంధం ఉందని, అది కేవలం రాజకీయ బంధం మాత్రమే కాదని.. కుటుంబ సంబంధాల కంటే ఎంతో పవిత్రమైనదని ఆయన వ్యాఖ్యానించారు. కోట్లాది మంది ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గుర్తించి, సోనియా గాంధీ తీసుకున్న సాహసోపేతమైన చారిత్రాత్మక నిర్ణయంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ గడ్డపై తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం ఇక్కడి ప్రజలు గాంధీ కుటుంబం చేసిన త్యాగాన్ని, సహాయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఆయన పేర్కొన్నారు.



## హైదరాబాద్‌లో విద్యుత్ ప్రమాదాలు..

### భట్టివిక్రమార్కకు వీహెచ్ కీలక సూచన

**నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలన్న వీహెచ్**

**నిజాం కాలం నాటి వైర్లు ఉన్నాయన్న వీహెచ్**

**ఈ వైర్ల వల్ల ప్రమాదాలు జరిగి ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతుందన్న వీహెచ్**

హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కకు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన లేఖ రాశారు. నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలని కోరారు. పలు ప్రాంతాల్లో నిజాం కాలంనాటి విద్యుత్ వైర్లు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు. పాత వైర్ల కారణంగా కొన్నిచోట్ల విద్యుదాఘాతం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇన్సూరెన్స్ లేని వాళ్ళకు ఈ ప్రమాదాల వల్ల చాలా నష్టం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త వైర్లు వేయాలని వ్యాపారులు కోరుతున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రమాదాలు తగ్గి ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో కొత్త వైర్లు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాడైన కరెంట్ వైర్ల కారణంగానే నగరంలో తరుచూ విద్యుదాఘాతాలు, అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.

## 48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో రాళ్లు పగిలే ఎండ!

**నిప్పుల కొలిమిలా ఏపీ**

**పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత**

**పలు జిల్లాల్లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

**రాష్ట్రంలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా నమోదు**

వచ్చే సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరికఆంధ్రప్రదేశ్‌లో వేసవి తన ప్రతాపాన్ని తీవ్రస్థాయిలో చూపిస్తోంది. రాష్ట్రం అగ్నిగుండాన్ని తలపిస్తుండగా, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పిడుగురాళ్లలో నిన్న 47.6 డిగ్రీలుగా నమోదైన ఉష్ణోగ్రత, ఇవాళ మరింత పెరిగి 48.1 డిగ్రీలకు చేరింది. రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం.ఇక ఇతర ప్రాంతాల్లోనూ భానుడు భగభగమంటున్నాడు. బాపట్ల జిల్లా వేటపాలెం, కృష్ణా జిల్లా నందివాడలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా టి.గుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీలు, ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నెల్లూరు జిల్లా కావలిలో 46.4 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు 18 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా, 20 జిల్లాల్లోని సుమారు 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వచ్చే సోమవారం వరకు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఇదే విధంగా కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

## ముగిసిన నిత్యానందరెడ్డి పోలీస్ కస్టడీ.. కడప సెంట్రల్ జైలుకు తరలింపు

**కోర్టు అనుమతితో రెండు రోజుల పాటు విచారించిన చిన్న చౌక్ పోలీసులు**

**హత్య వెనుక మరికొందరి పాత్ర ఉన్నట్టు విచారణలో తేలినట్టు సమాచారం**



వైసీపీ నేత, కడప మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి రెండు రోజుల పోలీస్ కస్టడీ ముగిసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఆయనను కోర్టు అనుమతితో చిన్నచౌక్ పోలీసులు రెండు రోజుల పాటు తమ కస్టడీలోకి తీసుకుని సుదీర్ఘంగా విచారించారు. ప్రస్తుతం కడప సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నిత్యానందరెడ్డిని, ఈ కేసులో పట్టుబడిన ఇతర నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పోలీసులు ప్రశ్నించారు. ముఖ్యంగా పెద్ద దస్తగిరి హత్య జరిగిన తర్వాత నిందితులు సురక్షితంగా పారిపోయేందుకు వెనుక ఉండి సహకరించారనే కోణంలో పోలీసులు కీలక వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది.పోలీసుల ప్రాథమిక విచారణలో మృతుడు పెద్ద దస్తగిరికి, నిత్యానందరెడ్డికి మధ్య గత కొంతకాలంగా నడుస్తున్న వివాదాస్పద భూ లావాదేవీల వివాదం గురించిన సమాచారం బయటకు వచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా, ఈ దారుణ హత్య వెనుక కేవలం పట్టుబడిన వారే కాకుండా, ఇంకొందరి పాత్ర కూడా ఉన్నట్టు పోలీసు విచారణలో తేలినట్టు సమాచారం. రెండు రోజుల విచారణ ప్రక్రియ పూర్తి కావడంతో, పోలీసులు నిత్యానంద రెడ్డిని మొబైల్ కోర్టు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు భద్రత నడుమ ఆయనను తిరిగి కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

# ఆర్థిక కార్యాచరణ అత్యవసరం!

**నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్ లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్దంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్థ రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు.**

హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోడీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుసపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచి పోయింది. హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యవాసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దగుమతులపై ఆంక్షలు విధించాలి. అలాగే మనవద్ద గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాలను ఉచితంగా కాకుండా ప్రజలకు సరసమైన ధరలకు అందించాలి. అలాగే అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో పొదుపు అవసరమే. అందుకోసం అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. అనినింటికి మించి ప్రజాప్రతినిధుల దుబారాలపై ఆంక్షలు విధించాలి. జీతభత్యాలు, ఉచిత పథకాలపైనా కొంతకాలం ఆంక్షలు విధించాలి. ఈ విషయంలో పాలకులు ముఖ్యంగా ప్రధాని మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారణ మవుతున్న కాన్వాయ్‌లను రద్దు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయడానికి కఠిన చర్యలు అవలంబిం చాల్సిందే. ఇవన్నీకూడా ఎమర్జెన్సీ కింద అమలు కావాలి. రూపాయి మారకం రేటును స్థిరీకరించకుంటే మన విదేశీమారక నిల్వలు హరించకు పోతాయి. అందుకోసం రూపాయి మారకం రేటు స్థిరపరచేందుకు అసవరమైన చర్యలను తక్షణం అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి నిర్ణయాలు అవసరం. ఆర్థిక నిపుణులతో చర్చించాలి. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు తలపండిన ఆర్థికవేత్త నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా గ్రామాల నుంచి పట్టణాల వరకు నిరంతరంగా అభిప్రాయాలను సేకరించి, క్రోడీకరించాలి. మన దేశ వనరులు, వినియోగం, దిగుమతులను విశ్లేషించాలి. ఎక్కడ ఖర్చులు తగ్గించవచ్చో అన్నది ప్రజలతో పాటు, మేధావుల నుంచి సూచనలు స్వీకరించాలి. అప్పుడే మనకు ఒక పరిష్కారం దొరుకుతుంది. అంతే తప్ప కాన్వాయ్‌లలో ఒకటి రెండు కార్లను తగ్గించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడదని ప్రధాని మోడీ త్వరగా గుర్తిస్తే మంచిది.

# సంక్షోభాల సృష్టికర్తలు...మన పాలకులు !

**ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఓ సంక్షోభం వస్తూనే ఉంటుంది. ఇరాన్ సంక్షోభం ఇంకా ముగియలేదు. ట్రంప్ మరోమారు రంకెలు వేస్తున్నారు. బాంబులు వేస్తామని బెదిరిస్తున్నారు. ఇదే జరిగితే మరింత ఆర్థిక సంక్షోభం తప్పేలా లేదు. ఈ సంక్షోభాలకు భయపడి సంసారం చేద్దామ లేక ఇల్లు చక్కబెట్టుకుందామా అన్నది పాలకులు ఆలోచన చేయాలి.**

ముఖ్యంగా ప్రధాని మోడీ ఆర్థిక చర్యలు దిద్దుబాటు లాగా లేవు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన వేళ కేవలం కాన్వాయ్‌లో కార్లు తగ్గించడంతో సరిపెట్టేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్త చిన్నాభిన్నం అవుతోంది. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతోంది. సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. వేలకోట్లు వడ్డీలు కట్టడానికే వెచ్చిస్తున్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలు ముందు న్నాయి. అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేస్తున్నారు. ఇంట్లోకి వెళ్లి వండిపెట్టడమే తరువాయి అన్నట్లుగా పథకాలను వండి వారుస్తున్నారు. దీంతో ప్రభుత్వాన్ని నడపడానికి నిత్యం అప్పులు చేయడం, ఉన్న భూములను అమ్మేయడం అలవాటు చేసుకున్నారు. ఓట్ల కోసం నానాగడ్డి కరుస్తారనడానికి ఈ పథకాలే నిదర్శనం. ఇకపోతే పొదుపు విషయంలో ప్రజాప్రతి నిధులకు లెక్కేలేదు. గతంలో మంత్రులు, ముఖ్యమంత్రులు సాధారణ ప్రజల్లాగా విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. హెలికాప్టర్లకు కొదవే లేదు. మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా చీటికీ మాటికీ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసరంగా వెళ్లడానికి వేరు. కానీ ప్రతి కార్యక్రమం కోసం విమానాలు, హెలికాప్టర్లు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చంద్రబాబు అయితే స్వచ్ఛాంధ్ర, పెన్షన్ల పంపిణీకి చేస్తున్న ఆర్భాటం అంతాఇంతాకాదు. వీటికి వెళ్లకుండా కార్యక్రమాలను నడిపించేవచ్చు. కానీ ఆయన నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లో ఉండడం కోసం నానా తంటాలు పడుతుంటారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలకు ప్రత్యేక విమానాల అవసరం ఏమిటన్నది బాబు చెప్పాలి. అంతెందుకూ, ఇదివరకు మంత్రులు రైళ్లలో ప్రయాణించేవారు. ఇప్పుడు ఎంతమంది రైలెక్కుతున్నారన్నది తెలియదు. అయితే విమానం లేదా భారీ కాన్వాయ్‌లు వేసుకొని ఊరేగుతున్నారు. మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు. ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల



సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారని కేంద్రమే ప్రకటించింది. అయినా భద్రతను కుదించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు ఆదర్శమని చెప్పాల్సిందే. హంగూ ఆర్భాటంలో ఆయన ముందుంటారు. ఆయిల్ సంక్షోభంతో ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటు న్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ అడుగు ముందుకేసి మరింత జాగ్రత్తలు చేపట్టారు. మహానాడును సైతం వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయించారు. ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అయితే తమ కార్యక్రమాల్లో పొదుపు పాటించి, దుబారా ఖర్చులు తగ్గించుకోగలిగితే మంచిదే. కానీ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది. ముఖ్యమంత్రులు పాల్గొనే కార్యక్రమాలకు హంగూ ఆర్భాటం పెరిగింది. దుబారా అని ఆలోచించకుండా మన సొమ్ము కాదు కదా అని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తుంటారు. ఖర్చుల నియంత్రణ, పొదుపు అనేది ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నది కనిపించడం లేదు. మితిమీరిన ఖర్చులతో రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టేసారు. జగన్ ఉండగా అంతకు మించి అన్నట్లుగా డబ్బులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. విశాఖలో అత్యాధునిక గెస్ట్ హౌజ్‌లు కట్టుకున్నారు. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా మందీ మార్బలంతో పాటు, భారీ కాన్వాయ్‌లతో వెళుతుంటారు. ఇలా అప్పులు కావడానికి పాలకులు తీరు కారణం. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినా సంక్షేమ పథకాలతో వారిని నిర్వీర్యులను చేస్తున్నారు. రూపాయికే కిలో బియ్యం, ఉచిత సిలిండర్, ఉచిత కరెంట్, ఉచితంగా చీరలువంటి సంక్షేమ పథకాల అవసరమా అని ఆలోచించడం లేదు. ఉత్పాదక సాధించి, ప్రజలను స్వయం సమృద్ది వైపు నడిపించాల్సింది పోయి అనుత్పాదక వ్యయం వైపు దేశంతో పాటు ప్రజలను మళ్లించడం ఏ తరహా అభివృద్ది అన్నది పాలకులు చెప్పాలి. ప్రభుత్వాలు లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎందుకో ప్రజలకు జవాబు ఇవ్వాలి. బడా పారిశ్రామికవేత్తలు అప్పులు ఎగవేస్తున్నా ఎందుకు చోద్యం చూస్తున్నారో చెప్పాలి. ఇవన్నీ సవరించుకో నంతవరకు దేశంలో అప్పులమీద ఆధారపడాల్సిందే. పాలకుల తీరు మారాలి. ప్రజలతీరూ మారాలి. కాన్వాయ్‌లలో కార్లు తగ్గించడం కాదు అని గుర్తించాలి. అప్పులుఉ చేయడం, దేశాన్ని అధోగతి పాలు చేయకుండా పాలన చేయడం అలవాటు చేసుకుంటే మంచిది.

# దేశంలో రొయ్యల మార్కెటింగ్ పెంచాలి !

**మనదేశంలో సరైన విధానాలు లేక పంటలు పండించిన రైతులు నానా యాతన పడుతున్నారు. సరైన మార్కెటింగ్ ఉండదు. సరైన రవాణా సౌకర్యం ఉండదు. సరైన వేదికలు ఉండవు. మదనపల్లి టమోటాలు పండించినా అవి ప్రజలకు చేరవు. నిజామాబాద్ పసుపు ప్రజలకు భారంగా మారింది. గుంటూరు, వరంగల్, ఖమ్మం మిర్చికి పేరొందినా ధర మా÷-తరం ప్రజలకు ఘాటెక్కిస్తుంది. వడ్లు, మక్కలు, శనగలు పండించినా వాటిని ప్రజలకు చేరువ చేసే యంత్రాంగం ఉండదు.**

దేశంలో ఏ మూల ఏం పండినా అది మారుమూల ఆక్వా రైతులను అధోగతి పట్టిస్తోంది. ట్రంప్ సుంకాలు, ధరల పతనం, వ్యాధులు, మేత రేట్ల మోత, పెట్రో ఛార్జీల పెంపు.. ఆక్వా రైతును ఒకదాని వెంట మరొక సమస్య చుట్టుముట్టి గుక్కతిప్పుకోనీయడంలేదు. మరోవైపు రూ.వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం, పన్ను ఆదాయాలను తమ బొక్కసంలో వేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వానికి, ఇబ్బందులతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు ఆదుకోడానికి అస్సలు చేతులు రావట్లేదు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే బాదిన సుంకాలతో మొట్టమొదట నష్టపోయింది రొయ్య రైతులు. మన రొయ్యలపై అమెరికా 60 శాతం వరకు దిగుమతి సుకం బాదింది. ఇక్కడ ధరలు 20-30 శాతం పడిపోయాయి. అమెరికా సుంకాల ప్రభావం మన రాష్ట్రం నుంచి ఏటా జరుగుతున్న రూ.25 వేల కోట్ల విలువైన ఆక్వా ఎగుమతులపై పడింది. సుంకాలు తగ్గించేలా మోడీ ప్రభుత్వం ట్రంప్‌తో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని ధరలు తగ్గించి, కొన్ని రోజులకే పెంచాయి. తిరిగి కిలోపై రూ.10 వరకు పెంచుతున్నట్లు ప్రకటించి వెనక్కి తగ్గాయి. ఎపి ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం ప్రకారం ఫీడ్ ధరలను కంపెనీలు తమకు తాము పెంచడానికి వీల్లేదు. ప్రభుత్వం సమక్షంలో రైతులు, కంపెనీల మధ్య సంప్రదింపులతో జరగాలి. వరి, ఆహార ధాన్యాల కంటే చేపలు, రొయ్యల సాగుతో అధిక ఆదాయం

వస్తుందని ఊదరగొట్టాయి. దాంతో రొయ్యల సాగు 4.7 లక్షల ఎకరాలకు విస్తరించింది. అనధికారిక సాగు ఇంకా ఎక్కువే ఉంటుంది. ఆక్వా సాగు రోజు రోజుకూ కాస్ట్లీ అయింది. రైతులు ఆ వైపు మళ్లడంతో గాలివాటుగానూ తయారైంది. వ్యాధులు, ప్రకృతి విపత్తులు తరచు నష్టాలు కలిగిస్తున్నాయి. తరచు ధరల పతనం, అదనంగా ట్రంప్ సుంకాల ప్రభావం, తాజాగా యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్‌కు కొరత. ప్రజలకు చేరవేసే సమర్థ వంతమైన మెకానిజం దేశంలో ఇంకా బలపడలేదు. అందుకే రైతులు తమ పండించిన పంటలను దేశంలో ఎక్కడైనా అమ్ముకునే వీలు కలగడం లేదు. వ్యాపారులు కూడా వాటిని కొనుగోలు చేసి, ప్రజలకు చేరవేయడం లేదు. మనదగ్గర మక్కలు పండితే ధరలు రావు. కానీ విదేశీ కంపెనీ కెల్లాగ్ వారు కార్న్ ఫ్లేక్స్ మాత్రం వందల్లో డబ్బులు పోసి పావుకిలో కొంటాం. అదే మన మక్కను వాల్యూ యాడెడ్ చేసి అమ్ముకో లేక పోతున్నాం. తాజాగా ఆక్వా రైతుల పరిస్థితి అదేవిధంగా ఉంది. విజినరీ చంద్రబాబు కేంద్రానికి లేఖ రాసి ఆక్వా రైతులను ఆదుకోవాలన్నారే తప్ప, అందుకు మార్గాలను మాత్రం అన్వేషించడం లేదు. సైనికులకు సరిహద్దుల్లో సరైన ఆహారం దొరకడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సైన్యం మెనూలో ఆక్వాను చేర్చాలని చంద్రబాబు కోరారు. ఇది మంచి ఆలోచనగానే గుర్తించాలి. అలాగే ప్రజలకు కూడా ఆక్వాను నేరుగా సరఫరా చేయగలగాలి. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో గణనీయ స్థాయిలో భాగస్వామ్యమవుతున్న చేపల, రొయ్యల రైతులకు ఆపన్నహస్తం అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసి సరిపెడితే ఎలా అన్నది ఆలోచించాలి. తన పరిధిలోని సమస్యల పరిష్కారానికి కూడా చిత్తశుద్ధి చూపించట్లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఈ నిర్వాకం



రైతులు ఆందోళనలు చేపట్టినా ఫలితం కానరాలేదు. ఆక్వా రైతులను ఆదుకోవడానికి ఎపిలో కూటమి ప్రభుత్వం కూడా పెద్దగా పట్టుపట్టడం లేదు. ఒకటికి రెండు సార్లు లేఖలు రాయడం తప్ప టిడిపి ప్రభుత్వం చేసిందేమీ లేదు. అంతలోనే ఫీడ్ కంపెనీలు ఇష్టానుసారం ఏకపక్షంగా ధరలు పెంచేందుకు తెగబడగా రైతాంగం నుంచి తీవ్ర నిరసనలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి తాత్కాలికంగా ఆపించింది. ఫిబ్రవరిలో ఒకసారి ఫీడ్ ధరలను కిలోపై రూ.4 పెంచాయి. కేంద్రం కొన్ని రకాల పన్నులు తగ్గించిన సందర్భంలో కంపెనీలు నామమాత్రంగా అంతలోనే వాటి ధరల పెంపు రైతులను బెంబేలెత్తిస్తున్నాయి. కూటమి సర్కార్ తాము ఫీడ్ ధరలు తగ్గించామని, యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే ఇస్తున్నామంటోంది. పెరిగిన ఫీడ్ ధరలతో పోల్చితే ప్రభుత్వం తగ్గించింది చాలా తక్కువ. విద్యుత్ సబ్సిడీకి సైతం పలు ఆంక్షలు అమలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని ఫీడ్ ఛార్జీలు సహా ఇతర సమస్యలను పరిష్కరించి ఆక్వారైతులను, ఆ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మందిని ఆదుకోవాల్సి ఉంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇప్పుడు దేశీయంగా వీటిని ప్రజలకు చేరువ చేయాలి. 140 కోట్లకు పైగా ఉన్న మన దేశ ప్రజలకు సమతుల్య ఆహారం అవసరం. ఇందులో చేపలు, రొయ్యలు కూడా చేర్చాలి. అందుకు ప్రభుత్వాలు కార్యాచరణ చేయాలి. ప్రజల ఆహారం లో మన పంటలు చేరేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే, ఏ పంటయినా అమ్ముడు పోతుంది. మనదేశంలోని అన్ని పట్టణాలకు రొయ్యలు చేరేలా చేయాలి. అలా చేయకుండా ఎన్ని ప్రకటనలు గుప్పించినా లాభం లేదు. ఇప్పటికీ హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు సక్రమంగా రొయ్యలు చేరడం లేదు. రైతులు పండించే పంటలకు సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేనంత కాలం ఇలాంటి సంక్షోభాలు ఎదుర్కోవాల్సిందే. అందుకు ప్రభుత్వాలదే బాధ్యత.



# చిరంజీవి- బాబీ సినిమా ప్రారంభం

'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత చిరంజీవి-బాబి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం చవీవస్త్రుు158 (వర్కింగ్ టైటిల్). ఈ సినిమా గురువారం ఉదయం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు చిరంజీవి సోదరులు పవన్ కల్యాణ్, నాగబాబు హాజరయ్యారు. పవన్ కల్యాణ్ ముహూర్తపు సన్నివేశానికి కొబ్బరికాయ కొట్టి క్లాప్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అల్లు అరవింద్, దిల్‌రాజు, బండ్ల గణేశ్, వివి. వినాయక్, మెహర్ రమేశ్, వశిష్ట తదితరులు హాజరయ్యారు. మెగా డాటర్స్ సుస్మిత కొణిదెల, నిహారిక సైతం ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు. మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించనుంది. తను కూడా పూజా కార్యక్రమంలో తళుక్కుమని మెరిసింది. కేవీఎన్ ?ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితం కానున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందించనున్నాడు. ఆంటోని రూబెన్ ఎడిటర్‌గా వ్యవహరించనున్నాడు.



# ఫ్లాప్ ఇచ్చిన డైరెక్టర్‌తో చై మూవీ!


ఆనందం, రన్, సండైకోళి (పందెం కోడి), పయ్యా (ఆవారా), అంజాన్ (సికిందర్) వంటి పలు విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు లింగుస్వామి. నిర్మాతగానూ పలు సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన ఈయన ఇటీవల మంచి హిట్ కోసం ప్రయత్నిస్తున్నారనే చెప్పాలి. సండైకోళి చిత్రంతో విశాల్‌కు సూపర్ హిట్ చిత్రాన్ని ఇచ్చిన లింగుస్వామి ఇటీవల దానికి సీక్వెల్‌గా పందెం కోడి 2 చిత్రాన్ని చేశారు. అది అంచనాలను అందుకోలేకపోయింది.

**చిన్న గ్యాప్ తర్వాత..**

ఆ తర్వాత టాలీవుడ్ హీరో రామ్‌పోతినేని కథానాయకుడిగా ది వారియర్ చిత్రాన్ని చేశారు. కానీ ఈ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న ఈయన సంగీత దర్శకుడు విద్యాసాగర్ వారసుడిని హీరోగా పరిచయం చేయడానికి సిద్ధం అయ్యారు. అయితే ఆ చిత్రం ఏమైందో గానీ తాజాగా నాగచైతన్యతో మూవీ చేయబోతున్నట్లు సమాచారం.

**సినిమా**

ఇది మంచి యాక్షన్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టెయినర్‌గా ఉంటుందని సమాచారం. ఈ మధ్య తండేల్ చిత్రంతో మంచి సక్సెస్ అందుకున్న నాగ చెతన్య ప్రస్తుతం వృషకర్మ అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం తర్వాత లింగుస్వామి దర్శకత్వంలో నటించే అవకాశం ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తమిళంలో వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో కస్టడీ సినిమా చేసి చేతులు కాల్చుకున్న చై.. లింగుసామితో సినిమా చేస్తాడా? లేదా? చూడాలి!





# ఆ క్రేజీ సినిమాలో మృణాల్.. ఈసారైనా నమ్మొచ్చా?

కొన్ని సినిమాలు అనుకున్న వెంటనే ప్రారంభం కావు. ఎందుకో ఎవరికీ అర్థం కాదు. తెలుగులో అలాంటి ఓ మూవీ ఉంది. నాని, నితిన్, శర్వానంద్ ఇలా పలువురు హీరోలు నటిస్తారని టాక్ వచ్చిన ఆ మూవీలో సాయిపల్లవి, కీర్తి సురేశ్ లాంటి హీరోయిన్లు లీడ్ రోల్ చేస్తారని రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఊహించని విధంగా మృణాల్ పేరు వినిపిస్తోంది. ఇంతకీ ఈ మూవీ సంగతేంటి? ప్రాజెక్ట్ ఎక్కడివరకు వచ్చింది? స్వతహాగా కమెడియన్ అయినప్పటికీ 'బలగం' మూవీతో దర్శకుడిగా మారిన వేణు బంపర్ హిట్ కొట్టాడు. దీని తర్వాత 'యల్లమ్మ' పేరుతో ఓ మూవీ చేయాలి. రెండు మూడేళ్ల నుంచి దీని గురించి వినిపిస్తూనే ఉంది. కానీ ఎంతకీ ముందుకు కదలట్లేదు. అసలు ప్రస్తుతం షూటింగ్ జరుగుతుందా లేదా అని చెప్పలేని పరిస్థితి. తొలుత ఈ సినిమాలో హీరోగా నాని చేస్తాడని రూమర్స్ వచ్చాయి. కానీ అతడు నో చెప్పడంతో నితిన్ లైన్‌లోకి వచ్చాడు. గతేడాది తన 'తమ్ముడు' మూవీ రిలీజ్ టైంలో జరిగిన ప్రమోషన్లలో నితిన్ దీని గురించి చెప్పాడు. కానీ 'తమ్ముడు' ఘోరమైన డిజాస్టర్ కావడంతో నితిన్‌ని సైడ్ చేశారు. తర్వాత శర్వానంద్ పేరు వినిపించింది. కట్ చేస్తే సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా ప్రకటించారు. ఓ వీడియోని కూడా రిలీజ్ చేసి షాకిచ్చారు.హీరో సెట్ అయ్యాడు గానీ హీరోయిన్ ఎవరనేది ఇప్పటికీ ప్రశ్నగానే మిగిలిపోయింది. తొలుత సాయిపల్లవి అన్నారు. ఆమె సెట్ అవ్వలేదు. తర్వాత కీర్తి సురేశ్ పేరు వినిపించింది. ఈమె కూడా లేదని అన్నారు. తర్వాత ఒకరిద్దరూ ట్రెండింగ్ హీరోయిన్ల పేర్లు వినిపించినప్పటికీ పనవ్వలేదు. ఇప్పుడు మృణాల్ ఠాకుర్.. 'యల్లమ్మ'లో హీరోయిన్ అని అంటున్నారు. మరి ఈసారైనా రూమర్స్ నిజం చేస్తారా లేదా అనేది చూడాలి? మృణాల్ తెలుగులో ఫెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ మూవీస్ చేస్తోంది. సీతారామం, హాయ్ నాన్న తోపాటు గత నెలలో రిలీజైన 'డెకాయిట్'లోనూ మృణాల్ అదరగొట్టేసింది. ఒకవేళ ఈమె గనుక 'యల్లమ్మ'లో నటిస్తే ఎలా ఉంటుందో చూడాలి?



# రామ్ సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ?

ఎనర్జిటిక్ హీరో రామ్ ప్రధాన పాత్రలో నటించడంతో పాటు తొలిసారి దర్శకత్వం వహిస్తున్న మూవీ వచ్చే నెలలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ సినిమాను ఆయన సోదరుడు కృష్ణ పోతినేని నిర్మించనున్నారు. సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో రిలీజ్ చేయనున్నట్లుగా ఆల్‌రెడీ ప్రకటించారు. ఈ మూవీలో రామ్ వీర పాత్రలో కనిపించనున్నాడు. ఇందుకోసం స్పెషల్‌గా మేకోవర్ కూడా అయ్యాడు. ప్రస్తుతం ఈ చిత్ర ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.

**హీరోయిన్ సరే, విలన్ ఎవరు?**

అలాగే నటీనటుల ఎంపికపైనా రామ్ దృష్టి సారించాడట! ఈ మూవీలోని హీరోయిన్ పాత్రకు కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టిని సంప్రదించినట్లు తెలుస్తోంది. విలన్ పాత్ర కోసం మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్, తమిళ నటుడు, దర్శకనిర్మాత ఎస్‌జే సూర్యలను అనుకుంటున్నారట. కాకపోతే పుష్ప తర్వాత ఫహద్ ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటున్నాడు. ప్రస్తుతం తెలుగులో రెండు స్ట్రయిట్ సినిమాలు చేస్తున్న అతడు రామ్ సినిమాను రిజెక్ట్ చేసినట్లు ఫిల్మీదునియాలో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. మరి రామ్‌కు జోడీగా శ్రీనిధి, విలన్‌గా ఎస్‌జే సూర్య నటిస్తారేమో చూడాలి!

# ఇంట్రెస్టింగ్ బయోపిక్ నుంచి సాయిపల్లవి తప్పుకొందా?

ప్రస్తుతం దక్షిణాదిలో క్రేజ్ పరంగా కొందరు హీరోయిన్లు టాప్‌లో ఉన్నారు. వాళ్లలో సాయిపల్లవి, రుక్మిణి వసంత్ కచ్చితంగా ఉంటారు. ఎందుకంటే రామాయణ, కల్కి 2 లాంటి క్రేజీ పాన్ ఇండియా మూవీస్‌తో సాయిపల్లవి.. ఎన్టీఆర్ 'డ్రాగన్'తో రుక్మిణి ఫుల్ బిజీగా ఉన్నారు. ఇ?ప్పుడు వీళ్లిద్దరికీ సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ రూమర్ తెగ వైరల్ అయిపోతోంది. ఇంతకీ ఏంటి విషయం? ఎన్నో వందల పాటలతో దిగ్గజ గాయనిగా గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మెస్ సుబ్బులక్ష్??మి బయోపిక్ తీసేందుకు అంతా సిద్ధమైంది. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి.. ఈ క్రేజీ బయోపిక్‌కి దర్శకుడు కాగా సుబ్బులక్ష్??మి పాత్ర కోసం సాయిపల్లవిని ఎంపిక చేశారనే న్యూస్ బయటకొచ్చింది. ఇప్పుడు ఉన్నట్టుండి రుక్మిణి పేరు తెరపైకి వచ్చింది. పలు సినిమాల బిజీ షెడ్యూల్స్ కారణంగా సాయిపల్లవి, ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకొందని అంటున్నారు. మరికొందరేమో సుబ్బులక్ష్??మి బయోపిక్‌లో సాయిపల్లవి ఇంకా ఉందని, రుక్మిణి అంటూ వస్తున్నవి రూమర్స్ మాత్రమేనని చెబుతున్నారు. మరి ఇందులో నిజానిజాలేంటనేది దర్శకనిర్మాతే క్లారిటీ ఇవ్వాలి.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.